28)ఛాయానాట

ప॥ ఎఱుగనైతి నిందాకా నేటిదో యంటానుంటి । నెఱి దొరలనాడీని నేనే మందు నికను ॥

చ॥ కొండలలో నెలకొన్న కోన చెన్నరాయడిదే । బొండు మల్లెల వేసెనేపూచి నన్నును ।
పండుముత్తేల సొమ్ములప్పటి నామెడ బెట్టి । దుండగము సేసె నేమందు నేనికను ॥

చ॥ గొప్పయైన యేటిదరి గోన చెన్నరాయడిదే । దప్పికి గప్పురదుంపె దరుణి చేత ।
చెప్పరాని మాటలెల్ల జెవిలో దానే చెప్పి । దుప్పటి గప్పీ నేమందు నికను ॥

చ॥ గుఱితో శ్రీవేంకటాద్రి కోన చెన్నరాయడిదే । చెరుగు పట్టి ప్రియురాలు చెప్పికూడెను ।
జఱియుచు వచ్చి వచ్చి చనవు లెల్లా నొసగి । మెఱసి తొరల నాడి మఱే మందు నికను ॥